ఛత్రపతి శివాజీకి నివాళి

సాక్షి నెట్‌వర్క్: చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్ నియోజకవర్గాల్లో బుధవారం ఛత్రపతి శివాజీ జయంతి నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ధర్మపరరిక్షణ కోసం శత్రువుల గుండెల్లో వణుకు పుట్టించిన గొప్ప యోధుడని కొనియాడారు. మరుపురానివీరుడు, సమాజహితం, ధర్మం కోసం పని చేసిన ఛత్రపతి శివాజీ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని, యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. భారతదేశంలో మరాఠా సామ్రాజ్య స్థాపనకు ఎంతో కృషి చేశారని, మొఘల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా అనేక యుద్ధాలు చేశారని గుర్తు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శివాజీ జయంతిని అధికారికంగా నిర్వహించాలని పలువురు డిమాండ్ చేశారు. అక్కడక్క బైక్ ర్యాలీ నిర్వహించడంతోపాటు శివాజీ విగ్రహాలకు పూల మాల వేసి నివాళి అర్పించారు. పలుచోట్ల అన్నదాన కార్యక్రమం చేపట్టారు. వీహెచ్‌పీ, వివిధ సంఘాల, పార్టీల నాయకులు, పలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


చొప్పదండి: ఛత్రపతి జయంతి నిర్వహిస్తున్న వీహెచ్‌పీ నాయకులు


మానకొండూర్‌రూరల్: పచ్చునూర్‌లో శివాజీ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు


హుజూరాబాద్‌లో శివాజీ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న నాయకులు


సైదాపూర్: గర్రెపల్లిలో జెండావిష్కరణ


ఇల్లందకుంటలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



వీణవంక: మండలంలోని మామిడాలపల్లి గ్రామంలో పోచమ్మ గుడికి వెళ్లే ప్రధాన రోడ్డుకు మీటర్ దూరంలో మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీతో నీరంత వృథాగా పోతోంది. గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
మధుసూదన్, పంచాయతీ కార్యదర్శి, సెల్ నంబర్: 9866338273

క్లుప్తంగా

మార్కెట్ రేటు ప్రకారం పరిహారం ఇవ్వాలి


కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న శ్రీకాంత్

చిగురుమామిడి: మండలంలోని బొమ్మనపల్లి గ్రామానికి చెందిన భూనిర్వాసితులు బుధవారం కలెక్టర్ పమేలా సత్పతిని కలిశారు. డీ–4 కెనాల్ కింద 6.45 ఎకరాలు కోల్పోతున్నామని, భూములను నమ్ముకొని జీవిస్తున్నామని, మార్కెట్ రేటు ప్రకారం పరిహారం ఇవ్వాలని రైతులు వినతిపత్రం సమర్పించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో నిర్వాసితులు చట్ల శ్రీకాంత్, తోట శ్రీనివాస్, దరిపెల్లి సంపత్, గంప తిరుపతి, భూములు కోల్పోతున్న వెల్దండి నర్సయ్య, తోట వీరయ్య, గంప తిరుపతి, కొలిపాక ఐలయ్య, వీరమల్లు, కనుకయ్య , చట్ల తిరుమల, సుగుణ, వర్ణ గంగారెడ్డి, చట్ల రమాదేవి, చట్ల శ్రీకాంత్, తోట శ్రీనివాస్, రజిత, గంప అంజయ్య, గంప సతీష్, తోట నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం


కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

గంగాధర: మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో బుధవారం కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ...డీసీఎంఎస్ ఏబీఎం శ్రీనివాస్‌రెడ్డి ప్రభుత్వ మద్దతు ధరతో కొనుగోలు చేయడానికి మార్క్‌ఫెడ్ కరీంనగర్, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు పండించిన కందులను కొనుగోలు కేంద్రంలో విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. కార్యక్రమంలో కుమారస్వామి, నర్సింగరావు, మార్కెట్ సూపర్‌వైజర్ లక్ష్మణ్, సిబ్బంది హమాలీలు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రతిభా పోటీలు


బహుమతి అందజేస్తున్న ప్రిన్సిపాల్

హుజూరాబాద్: పట్టణ శివారులోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని గంగిశెట్టి మధురమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభా పోటీలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకుడు గంగిశెట్టి జగదీశ్వర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

చికిత్స పొందుతూ మృతి

వీణవంక: మండలంలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన అంబాల వీరమ్మ (91)చికిత్స పొందుతూ మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాలు.. ఈ నెల 12న ఇంటి ముందు చలిమంట కాగుతుండగా నిప్పు అంటుకుంది. బంధువులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందిందని, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తోట తిరుపతి వివరించారు.

అభివృద్ధి పనుల పరిశీలన


పనులను పరిశీలిస్తున్న ప్రఫుల్ దేశాయ్


వినతిపత్రమిస్తున్న రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగులు

హుజూరాబాద్: మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనులపై బుధవారం అదనపు కలెక్టర్, పురపాలక సంఘం ప్రత్యేక అధికారి ప్రఫుల్ దేశాయ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పురపాలక సంఘం పరిధిలో జరుగుతున్న వివిధ పనులు, ఆస్తి, నల్లా పన్నులు, ట్రేడ్ లైసెన్స్, షాపుల కిరాయి వసూళ్ల గూర్చి తెలుసుకున్నారు. మార్చి 31లోపు బకాయిలు వసూలు చేయాలని సూచించారు. పట్టణములోని జమ్మికుంట రోడ్డు వెంట ఉన్న పంటకాలువ, మురికి కాలువలను పరిశీలించి ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనే విషయం చర్చించారు. కార్యక్రమంలో కమిషనర్ కె. సమ్మయ్య, మేనేజర్ ఆర్. భూపాల్‌రెడ్డి, టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ ఎన్.అశ్వినీ గాంధీ, సీనియర్ సహాయకులు ఎండీ. రషీద్, జె. శ్రీకాంత్, వార్డు అధికారులు, శానిటరీ జవాన్లు ఆర్. సుధీర్, కుమార్ పాల్గొన్నారు.

ఆర్టీసీ రిటైర్డ్ కార్మికుల వినతి

మున్సిపల్ కార్యాలయానికి వచ్చిన జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌కి ఆర్టీసీ రిటైర్డ్ కార్మికులు వినతిపత్రం సమర్పించారు. తెల్లరేషన్ కార్డు, ఆసరా పింఛన్, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. పట్టణంలో ప్లాస్టిక్‌ను విచ్చలవిడిగా వినియోగిస్తున్నందున ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని, వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగులు మార్త రవీందర్, వేల్పుల ప్రభాకర్, ఈవీఆర్ నరసయ్య, బత్తిని సంజీవ్, ఎం రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.



డిజిటల్ సర్వే పరిశీలన

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం గ్రామంలో బుధవారం పంటలసాగు డిజిటల్ సర్వేను జిల్లా వ్యవసాయశాఖ అధికారి భాగ్యలక్ష్మి పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా ఏఈవోలు పంటలసాగు డిజిటల్ సర్వే చేస్తున్నారని, సర్వేతో పండిన పంటల కొనుగోళ్లు, ప్రభుత్వం నుంచి రైతులకు వివిధ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. కేశవపట్నంలో 75 శాతం డిజిటల్ సర్వే పూర్తయిందన్నారు. వెంట ఏవో వెంకటేశ్, ఏఈవో స్రవంతి ఉన్నారు.

జాతీయ యోగా పోటీల్లో ఐదోస్థానం

కరీంనగర్ స్పోర్ట్స్: కేరళ రాష్ట్రంలోని త్రివేండ్రంలో బుధవారం జరిగిన 49వ జాతీయస్థాయి యోగాసన పోటీల్లో తెలంగాణకు ప్రాతినిధ్యం వహించిన పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్‌కు చెందిన జాపతి ఆమని ప్రతిభ కనబరిచింది. 25–30 ఏళ్ల వయసు కేటగిరీలో పాల్గొన్న ఆమె ఐదోస్థానంలో నిలిచింది. ఆమనని తెలంగాణ యోగా అసోసియేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి సిద్ధారెడ్డి, ఉపాధ్యక్షుడు కన్న కృష్ణ, కోచ్‌లు కిష్టయ్య, రామకృష్ణ, మల్లీశ్వరి అభినందించారు.

యూనిఫాం తప్పనిసరి

కరీంనగర్‌రూరల్: విద్యార్థులందరూ తప్పనిసరిగా స్కూల్ యూనిఫాం ధరించాలని ఎంఈవో రవీందర్ అన్నారు. బుధవారం ఉదయం కరీంనగర్ మండలం నగునూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రార్థన సమావేశానికి ఆయన హాజరయ్యారు. కొందరు విద్యార్థులు సాధారణ దుస్తుల్లో రావడంతో కారణాలు అడిగి తెలుసుకున్నారు. సాయంత్రం ఎమ్మార్సీలో ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశమయ్యారు. విద్యార్థులందరూ యూనిఫాంతోపాటు షూస్ వేసుకొని, పాఠశాలలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతీ స్కూల్ ఆవరణలో కిచెన్ గార్డెన్ నిర్వహించాలని, అపార్ నమోదు పూర్తి చేయాలని సూచించారు.

ఉచిత వైద్య శిబిరం

కరీంనగర్‌టౌన్: కరీంనగర్ మెడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని షాదీఖానా ఫంక్షన్‌హాల్లో పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ సభ్యులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మొత్తం 150 మందికి ఆస్పత్రి జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నాగరాజు షుగర్, బీపీ, ఈసీజీ పరీక్షలు చేశారు. ఆస్పత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు చాడ ఆనంద్, ఆస్పత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, సంతోష్, శ్రీకాంత్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పని చేయాలి

మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ


మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యనారాయణ

మానకొండూర్: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పని చేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మానకొండూర్‌లోని ఫంక్షన్ హాల్‌లో మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉమ్మడి మెదక్, నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల మాదిరిగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా ముందుకుసాగాలని, పట్టభద్రుల ఇంటింటా ప్రచారం నిర్వహించాలన్నారు. మండల అధ్యక్షుడు రవీంద్రాచారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, మానకొండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఓడెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు అశోక్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురేశ్, రామిడి తిరుపతి, సాయిరి దేవయ్య, మీస సత్యనారాయణ, ఇర్ఫాన్, ఎర్రల కవిత, బుర్ర శ్రీధర్, గొల్లెన కొమురయ్య పాల్గొన్నారు.

ముమ్మరంగా ప్రచారం చేయాలి

గన్నేరువరం: గ్రామాల్లో నరేందర్‌రెడ్డికి మద్దతుగా ముమ్మరంగా ప్రచారం నిర్వహించాలని ఎమ్మెల్యే అన్నారు. మండలకేంద్రంలోని కల్యాణ మండపంలో పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి హాజరై మాట్లాడారు. అలాగే ఎలక్ట్రికల్ బైక్ షోరూం ప్రారంభించి, గునుకులకొండాపూర్‌లో ఇటీవల మృతి చెందిన కిష్టస్వామి కుటుంబాన్ని పరామర్శించారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీనాథ్‌రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి అనంత రెడ్డి, కార్యదర్శి సునీల్, గ్రామశాఖ అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, శంకర్, డైరెక్టర్లు అనిల్, చంద్రారెడ్డి, బెజ్జంకి మండల అధ్యక్షుడు రత్నాకర్‌రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్, ప్రదీప్, తిరుపతిగౌడ్, మల్లయ్య, మల్లేశం, శ్రీనివాస్, రవి పాల్గొన్నారు.

తడి, పొడి వరిసాగుతో అధిక దిగుబడి


రైతులకు సూచనలిస్తున్న అధికారులు

గంగాధర: రైతులు తడి,పొడి పద్ధతిలో వరి సాగు చేయడం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చని కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట సీనియర్ శాస్త్రవేత్త వెంకటేశ్వరావు సూచించారు. మండలంలోని నారాయణపూర్ గ్రామంలో బుధవారం వ్యవసాయశాఖ అధికారులతో కలిసి పంటను పరిశీలించారు. వివిధ అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వినియోగిస్తే పెట్టుబడి తగ్గుతుందని, అగ్గి తెగులు, మొగిపురుగు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మందుల పిచికారీ వివరించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు శ్రీనివాస్‌రెడ్డి, విజయ్, ఏడీఏ ప్రియదర్శిని, మండల వ్యవసాయశాఖ అధికారి శ్రీనివాస్, ఆత్మ మాజీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, ఏఈవో రమ్య, రైతులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

శంకరపట్నం: మండలంలోని కొత్తగట్టు గ్రామ శివారులో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందిచినట్లు ఎస్సై రవి తెలిపారు. వీణవంక మండలం బేతిగల్‌కు చెందిన ముద్దమల్ల హరిణ్ (23) బైక్‌పై వెళ్తుండగా మార్గమధ్యంలో కొత్తగట్టు గ్రామశివారులో జాతీయ రహదారిపై లారీని ఢీకొట్టగా అక్కడికక్కడే చనిపోయాడు. ప్రమాదం జరిగిన జాతీయ రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోగా సమాచారం అందుకున్న కేశవపట్నం ఎస్సై రవి ప్రమాదస్థలానికి చేరుకొని ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. మృతదేహాన్ని హుజూరాబాద్ మార్చురీకి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

ప్రహరీ పనులు నిలిపేయాలి


ప్రహరీ పనులు ఆపాలని కోరుతున్న కాలనీవాసులు

చిగురుమామిడి: మండలంలోని కొండాపూర్ బీసీకాలనీ పదో వార్డులో ప్రాథమిక పాఠశాల చుట్టూ ప్రహరీ నిర్మాణంపై బుధవారం పలువురు కాలనీ వాసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. సీసీరోడ్డును ఆనుకొని డ్రైనేజీ నిర్మించాలని పలుమార్లు కోరినా ఎవరూ పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీసీరోడ్డుపై ప్రహరీనిస్తే వర్షపు నీరు ఇళ్లలోకి వచ్చే ప్రమాదం ఉందన్నారు. అధికారులు గోడ నిర్మాణం ఆపేసి డ్రైనేజీ నిర్మించాలని కోరారు. కాగా ప్రభుత్వం రెండు నెలల క్రితం పాఠశాల చుట్టూ ప్రహరీ నిర్మించేందుకు నిధులు మంజూరు చేసింది. ఈ విషయంపై హెచ్‌ఎం కొడూరి తిరుమలను వివరణ కోరగా ప్రత్యేకాధికారి, పంచాయతీ కార్యదర్శితో పాటు మరికొందరు స్థలాన్ని పరిశీలించారు. పాఠశాలకు ప్రహరీలేకపోవడం వల్ల పిల్లలకు విద్యాభ్యాసం ఇబ్బందిగా మారింది, కుక్కల బెడద ఎక్కువగా ఉందని, చుట్టుపక్కల వారితో పిల్లలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, అధికారులు, స్థానికులు ఎలా చెబితే అలా చేయమని కోరాను. ప్రహరీ మాత్రం తప్పనిసరిగా నిర్మించాలన్నారు.

ఆకట్టుకున్న శివుని విగ్రహం


లారీపై తరలిస్తున్న శివుని విగ్రహం

హుజూరాబాద్: పట్టణంలో 21 అడుగుల భారీ శివుని విగ్రహం భక్తులను ఆకట్టుకుంది. పట్టణంలోని విగ్రహాల తయారీ కేంద్రంలో నిర్వాహకులు విగ్రహాన్ని తయారు చేసి బుధవారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు మండలం సాలెవాడకు చెందిన వారికి అప్పగించారు. 15 మంది శిల్పులు ఏడాదిపాటు శ్రమించి విగ్రహాన్ని తయారు చేశారు. విగ్రహాన్ని లారీపై తరలించేందుకు 5 క్రేన్లు వినియోగించారు. సుమారు విగ్రహం 35 టన్నుల బరువున్న విగ్రహానికి రూ.21 లక్షలు వెచ్చించారని, శివరాత్రి పర్వదినాన విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ చేయనున్నామని సాలెవాడకు చెందినవారు తెలిపారు. భారీ విగ్రహాన్ని తయారుచేసిన శిల్పులను పలువురు అభినందించారు. విగ్రహాన్ని చూసేందుకు పలువురు ఉత్సాహం చూపారు.


కొత్తగట్టు గ్రామంలో మత్స్యగిరీంద్రస్వామి ఉత్సవమూర్తుల ఊరేగింపు


స్వామివారిని పల్లకిలో తీసుకువస్తున్న ఆలయ చైర్మన్, ధర్మకర్తలు

ఉత్సవ విగ్రహాల ఊరేగింపు

శంకరపట్నం: మండలంలోని కొత్తగట్టు గ్రామంలో బుధవారం మత్స్యగిరీంద్రస్వామి ఉత్సవ విగ్రహాలను గ్రామంలో ఊరేగించారు. ఆలయ చైర్మన్ మల్లారెడ్డి, ధర్మకర్తలు గుట్టపై ఉన్న ఆలయం నుంచి భూదేవి, నీలాదేవి, మత్స్యగిరీంద్రస్వామివారిని పల్లకిలో గుట్టకిందికి తీసుకువచ్చారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్‌పై ఉంచి గ్రామంలో ఊరేగించగా మహిళలు మంగళహారుతులు ఇచ్చారు. బ్రహ్మోత్సవాలు ముగియడంతో గ్రామపర్యటన చేసిన అనంతరం రాత్రి ఆలయానికి ఉత్సవమూర్తులను తీసుకువచ్చారు. కార్యక్రమంలో ఆలయ పూజారులు శేషం మురళీధరాచార్యులు, మాధవాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

పైప్‌లైన్ లీకేజీలు అరికట్టాలి

- నగరపాలక సంస్థ కమిషనర్ చాహత్ బాజ్‌పేయ్


మారుతినగర్‌లో లీకేజీలను పరిశీలిస్తున్న కమిషనర్ చాహత్ బాజ్‌పేయ్

కరీంనగర్ కార్పొరేషన్: నగరంలోని హౌసింగ్‌బోర్డు రిజర్వాయర్ పరిధిలో పైప్‌లైన్ లీకేజీలను అరికట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ చాహత్ బాజ్‌పేయ్ ఆదేశించారు. 24/7 నీటి సరఫరా అవుతున్న హౌసింగ్‌బోర్డు కాలనీ, మారుతినగర్‌లలో బుధవారం ఆమె పర్యటించారు. పైప్‌లైన్ లీకేజీలను పరిశీలించారు. నీటి సరఫరా తీరును ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం హౌసింగ్‌బోర్డు రిజర్వాయర్ వద్ద ఇంజినీరింగ్, స్మార్ట్‌సిటీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. 24 గంటల నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పైప్‌లైన్ లీకేజీలను గుర్తించి, వెంటనే సరిచేయాలన్నారు. పాత పైప్‌లైన్లు ఉంటే వాటి స్థానంలో కొత్తవి వేయాలని చెప్పారు. నీటి ప్రెషర్ సరిగా ఉండటం లేదని ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని, చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఎస్ఈ రాజ్‌కుమార్, డీఈలు ఓంప్రకాశ్, వెంకటేశ్వర్లు, అయూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

దారి దూరమైందని...

రెయిలింగ్ మధ్యలోంచి ఈగుతూ.. యాతన



మానకొండూర్: మండలంలోని ఖాదర్‌గూడెం వద్ద నాలుగు వరుసల రహదారి పనులు చేపట్టడంతో ఖాదరగూడెం క్వార్టర్స్‌లోని ప్రజలు అటువైపు ఉండే వ్యవసాయ భూముల వద్దకు వెళ్లేందుకు, తిరిగి ఇంటికి చేరుకునేందుకు సర్వీస్ రోడ్డు నుంచి రావడం చాలా దూరం అవుతుందని భావించి ప్రమాదమని తెలిసినా భయంభయంగా రోడ్డు దాటడంతోపాటుపై రెండువైపులా ఏర్పాటు చేసిన రెయిలింగ్ మధ్యలో నుంచి ఈగుతున్నారు. ఈక్రమంలో ఒక్కోసారి పలువురు రెయిలింగ్ మధ్యలోంచి ఈగలేక అవస్థలు పడుతున్నారు.